# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 234 | హైదరాబాద్ | శనివారం | 07- 12 -2024 | పేజీలు - 6 | వెల.4/-


## అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు

**- ప్రజాపాలన విజయోత్సవాలలో సీఎం రేవంత్‌రెడ్డి**

- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి స్వేచ్ఛ
- పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన
- సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వ సహకారం
- పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతులు
- హోం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు
- పోలీస్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు
- రాష్ట్రంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం ఏ
- 2 వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్‌ఎఫ్
- సిబ్బందికి శిక్షణ ఇప్పించిన ప్రభుత్వం
- ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 6(ప్రజాక్షేత్రం:

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ పోలీసుల ధైర్య సాహసాలు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఇందుకు వేదికగా మారింది హైదరాబాద్ లోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ లో హోం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పలు స్టాల్స్ లను ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారులు వాటిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పడిందని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఇప్పటికే తాము ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టామని, అదే రీతిలో ఏడో గ్యారంటీగా స్వేచ్ఛను అందించమని సీఎం అన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం అన్ని విధాలా పోలీసులకు సహకరిస్తుందన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని తెలంగాణ పోలీసులు పూర్తి స్థాయిలో అడ్డుకుంటున్నారని, మరింత స్పీడ్ పెంచాల్సిన ఆవశ్యకత పోలీసులపై ఉందన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా మిగతా 2లో..

## వివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన మహనీయుడు

- అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలు అసాధారణం
- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ : మాజీ సీఎం కేసీఆర్



హైదరాబాద్, డిసెంబర్ 6 ప్రజాక్షేత్రం:

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందు పర చడంలో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్న తమైన దని కేసీఆర్ కొనియాడారు. దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ మిగతా 2లో...

## 51 గ్రామాల విలీనానికి లైన్ క్లియర్

- ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి గ్రీన్ సిగ్నల్
- పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సర్పంచుల పిటిషన్
- పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు

2లో




## రాష్ట్రంలో చాలా అద్భుతంగా కాంగ్రెస్ పాలన

- ఓర్వలేక బీఆర్ఎస్ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతుంది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2లో




## విద్యార్థుల్ని మేము ఎవరెస్ట్ ఎక్కిస్తుంటే, ప్రభుత్వం పాడె ఎక్కిస్తోంది

- దళితుల అభివృద్ధికి సైతం ఈ ప్రభుత్వం వ్యతిరేకం
- దళిత బంధు పెంచి ఇస్తామంటూ హామీ ఇచ్చి మోసం
- అసెంబ్లీ సమావేశాలను కనీసం నెల రోజులపాటు నిర్వహించాలి
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, డిసెంబర్ 6(ప్రజాక్షేత్రం:

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భారత రాష్ట్ర సమితి ) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. “అంబేద్కర్ వారసత్వం, లెగసీ సమాజానికి తెలియకూడదనే దురుద్దేశంతో, అంబేద్కర్ వ్యతిరేక ఆలోచనా విధానంతో ఆయన వర్ధంతిని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించడం లేదు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అతిపెద్ద అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర మిగతా 2లో...

## రేవంత్ రెడ్డి హోదా, స్థాయిని మరిచి మాట్లడుతున్నారు

- చిల్లర మాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి
- మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం

హైదరాబాద్, డిసెంబర్ ప్రజాక్షేత్రం:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హోదాను, స్థాయిని మరిచి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డికి డీఎన్ఏ పరీక్ష జరగాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలకు శిక్ష తప్పదని హెచ్చరించారు. మిగతా 2లో...



## డాలర్‌కు ప్రత్యామ్నాయం లేదు



- డాలర్ స్థానంలో వేరే కరెన్సీని ఉపయోగించే దేశాలపై పన్నులు
- డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 6(ప్రజాక్షేత్రం:

అంతర్జాతీయ వ్యాపారంలో డాలర్‌కు ప్రత్యామ్నాయం లేదని అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. డాలర్ స్థానంలో వేరే కరెన్సీని ఉపయోగించే దేశాలపై పన్నులు పెంచుతామని చెప్పారు. అమెరికాకు మిగతా 2లో...

## ప్రపంచం ముంగిట మరో పెనుముప్పు

- దడపుట్టిస్తున్న బ్లీడింగ్ ఐ వైరస్..
- 15 రోజుల్లో 150 మంది మృత్యువాత
- చికిత్సలేక ఇళ్లలోనే చనిపోతున్న జనాలు



న్యూఢిల్లీ, డిసెంబర్ 6(ప్రజాక్షేత్రం:

ప్రపంచ దేశాలు 'బ్లీడింగ్ ఐ వైరస్' మహమ్మారికి గజగజ వణకుతున్నాయి. ప్రస్తుతం ఆఫ్రికాను వేధిస్తున్న ఈ వైరస్ అక్కడి నైరుతి కాంగోలో తొలిసారి బయటపడింది. ఈ అంతుచిక్కని వ్యాధి కాంగోలోని క్వాంగో ప్రావిన్సులో మారణహోమాన్ని సృష్టిస్తుంది. కేవలం 15 రోజుల్లో దాదాపు 150 మందిని పొట్టనబెట్టుకుంది. దీంతో ఆ దేశ ఆరోగ్య అధికారులు హెల్త్ ఎమర్జెన్సీ జారీ చేశారు. నవంబర్ 10 నుంచి నవంబర్ 25 మధ్య కాంగో ప్రావిన్స్‌లోని పాంజీ హెల్త్ జోన్‌లో ఈ మరణాలు సంభవించాయి. అంతుచిక్కని మిగతా 2లో..

# కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుని కలిసిన ఎంపీ అర్వింద్

- జక్రాన్ పల్లి విమానాశ్రయ నిర్మాణం, స్థల అనుమతికి తెలంగాణ ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రతిపాదనలు అందలేదు.
- లోక్‌సభలో ఎంపీ అర్వింద్ ప్రశ్నకు సహాయ మంత్రి మురళీధర్ మొహెూల్ సమాధానం



నిజామాబాద్ డిసెంబర్:06(ప్రజాక్షేత్రం):

తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో జక్రాన్ పల్లి వద్ద నిర్మించాలన్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ల నిర్మాణానికి స్థల అనుమతి కోరుతూ తెలంగాణ ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహెూల్ తెలిపారు. గురువారం లోక్ సభలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ అడిగిన ప్రశ్నకి ఆయన బదులిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏ ఏ ఐ) విమానాశ్రయాల నిర్మాణానికి ఆరు చోట్ల ఫ్రీ ఎలిజిబిలిటీ అధ్యయనం నిర్వహించిందని, అందులో భాగంగా వరంగల్,ఆదిలాబాద్ జిల్లాల్లో బ్రౌన్ ఫీల్డ్ , నిజామాబాద్ జిల్లాలోని జక్రాన్ పల్లి వద్ద గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణానికి సాంకేతికంగా వీలున్నట్టు గుర్తించిందని తెలిపారు. ఈ మూడు చోట్ల ఏర్పాట్లు నిర్మించాలంటే అబ్బ్టకిల్ లిమిటేషన్ సర్ఫేసెస్ సర్వే (ఓఎల్ఎస్) నిర్వహించి, కేంద్ర పౌర విమానయాన శాఖ , ఇతర రెగ్యులేటరీ, చట్టబద్ధ సంస్థల నుంచి అనుమతులు తీసుకోమని తెలంగాణ ప్రభుత్వానికి ఏఏఐ సూచించిందని మంత్రి పేర్కొన్నారు.ఇదే అంశంపై ఈరోజు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును, వారి కార్యాలయంలో ఎంపీ అర్వింద్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యి, అనుమతుల జాప్యం పై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు జక్రాన్ పల్లి విమానాశ్రయ నిర్మాణం, అందుకు స్థల అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని, ఏళ్లుగా ఓఎల్ఎస్ సర్వే పెండింగ్లో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మీడియా ప్రకటన విడుదల చేస్తూ ఓఎల్ఎస్ సర్వే చేస్తే ఎయిర్పోర్ట్ పనులు ప్రారంభమవుతాయని, రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు పంపిన తరువాత అతి త్వరగా జక్రాన్ పల్లి లో విమానాలు దిగే ఆస్కారం ఉందన్నారు. ఏళ్లుగా సర్వే పెండింగ్లో ఉంటే గత సీఎం కెసిఆర్, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. విమానాశ్రయ ఏర్పాటు అంశంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే భూపతి రెడ్డి చొరవ తీసుకొని కేంద్రానికి త్వరగా ప్రతిపాదనలు పంపాలన్నారు.

## 51 గ్రామాల విలీనానికి లైన్ క్లియం

హైదరాబాద్, డిసెంబర్ 6ప్రజాక్షేత్రం:

ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి లైన్ క్లియర్ అయింది. మున్సిపాలిటీల్లో 51 గ్రామాల విలీనానికి ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్‌కు హైకోర్టులో అడ్డంకులు తొలగిపోయాయి. పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ.. మాజీ సర్పంచులు వేసిన పిటిషన్‌ను కొట్టేసింది హైకోర్ట్.పెద్ద అంబర్‌పేట, శంషాబాద్, నార్సింగి, తుక్కుగూడ, మేడ్చల్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట మున్సిపాలిటీల్లో 51 గ్రామాలు విలీనం కానున్నాయి. మేడ్చల్ జిల్లాలో మొత్తం 28 గ్రామాలు ఏడు మున్సిపాలిటీల్లో విలీనం చేస్తున్నారు. అలాగే రంగారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో 12 గ్రామాలు, సంగారెడ్డి జిల్లాలో రెండు మున్సిపాలిటీల్లో 11గ్రామాలు విలీనం కానున్నాయి. ఈ గ్రామాలన్నీ కూడా ఔటర్ రింగు రోడ్డుకు అనుకున్న గ్రామాలే. శివారు గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం తర్వాత వీటన్నింటినీ గ్రేటర్‌లో కలిపే అవకాశం ఉంది. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో బాచారం, గౌరెల్లి, తారామతిపేట పంచాయతీలు విలీనం కానున్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీలో.. బహదూర్‌గూడ, పెద్దగోల్కొండ, చిన్నగోల్కొండ, హమీదుల్లానగర్, రషీద్‌గూడ, ఘంసీమిగూడ విలీనం అవుతాయి. నార్సింగి మున్సిపాలిటీలో మీర్జాగూడ గ్రామపంచాయతీ విలీనం కానుంది. తుక్కుగూడ మున్సిపాలిటీలో హర్షగూడ గ్రామపంచాయతీ.. మేడ్చల్ మున్సిపాలిటీలో పూడూరు, రాయిలాపూర్ గ్రామపంచాయతీలు విలీనమవుతాయి. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో.. కీసర, యాద్గిరిపల్లి, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, నర్సపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలు కలవనున్నాయి. నాగారం మున్సిపాలిటీలో బోగారం, గోదాముకుంట, కరీంగూడ, రాంపల్లి దాయార గ్రామాలు విలీనమవుతాయి. పోచారం మున్సిపాలిటీలో.. వెంకటాపూర్, ప్రతాపసింగారం, కొర్రెముల, కాచివానిసింగారం, చౌదరిగూడ విలీనం కానున్నాయి. ఘట్‌కేసర్ మున్సిపాల్టీలో.. అంకుషాపూర్, ఔషాపూర్, మాదారం, ఏదులాబాద్, ఘనాపూర్, మర్పల్లిగూడ విలీనమవుతాయి. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో మునీరాబాద్, గౌడవెల్లి పంచాయతీలు, తూంకుంట మున్సిపాలిటీలో.. బొంరాసిపేట, శామీర్ పేట, బాబాగూడ పంచాయతీలు విలీనం కానున్నాయి.విలీన ప్రక్రియతో రెండు, మూడునెలల్లో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇక్కడి గ్రామాల్లో జరిగే అవకాశం లేదు. ప్రస్తుతం కొనసాగుతున్న మున్సిపాలిటీల పదవీకాలం కూడా వచ్చే ఏడాది జనవరితో పూర్తికానుంది. ఆ తర్వాత ఇప్పుడు విలీనమైన 51 గ్రామ పంచాయతీలతో కలిపి ఎన్నికలు నిర్వహించనున్నారు. మరోవైపు పంచాయతీల విలీనంపై ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీల్లో విలీనంతో తాము ఉపాధి పనులు కోల్పోవడంతో పాటు.. పన్నుల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన మహనీయుడు

మెదటిపేజీ తరువాయి

3, ఈ దిశగా వారి దార్శనికత, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందని గుర్తు చేశారు. వారి విశేష కృషిని, వారు అందించిన స్ఫూర్తిని చాటేందుకు ప్రపంచంలోనే అత్యంత మహెూన్నతమైన రీతిలో వారి స్ఫురద్రూపాన్ని తెలంగాణాలో అత్యంత ఎత్తయిన విగ్రహం గా నిలుపుకున్నామన్నారు. దేశ పాలనకు తన రాజ్యాంగం ద్వారా బాటలు వేసిన బీఆర్ అంబేద్కర్ ఘనమైన కీర్తిని చాటేందుకు దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ పాలనా భవనానికి 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్' అని పేరు పెట్టుకున్నామని తెలిపారు. వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. అనేక విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. అంటరాని వర్గాలుగా తర తరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి వారి సామాజిక గౌరవం ఇనుమడింప చేసే దిశగా, అంబేద్కర్ స్ఫూర్తితోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకం అమలు చేసిందన్నారు. దళిత జీవితాల్లో వెలుగులు నింపే దిశగా దళిత బంధు సత్ఫలితాలు సాధించిందని తెలిపారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమని కేసీఆర్ పేర్కొన్నారు.

## ప్రపంచం ముంగిట మరో పెనుముప్పు

మెదటిపేజీ తరువాయి

మరణాలను గల కారణాలను అన్వేషించడానికి రోగుల నుంచి నమూనాలు సేకరించేందుకు ఒక వైద్య బృందం పాంజీ హెల్త్ జోన్ చేరుకుంది. అక్కడి ప్రాంతీయ ఆరోగ్య మంత్రి అపోలినైర్ యుంబా ప్రకారం. దీని అనారోగ్య లక్షణాలు ఫ్లూని పోలి ఉన్నట్లు తెలిపారు. రోగుల్లో అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, దగ్గు, రక్తహీనత వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. దీనికి చికిత్స అందుబాటులో లేకపోవడంతో అనేక మంది రోగులు తమ ఇళ్లలోనే మృత్యువాత పడుతున్నారు. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలోని ఆరోగ్య అధికారులు సమస్యాత్మక ప్రదేశాల్లో జనాల అనారోగ్యంపై నిఘా ఉంచారు. ఇది అంటువ్యాధని, మృతదేహాల దరిదాపుల్లోకి కూడా ఎవ్వరూ రావొద్దంటూ అక్కడి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఇక్కడి ఆరోగ్య సమస్యను పరిష్కరించడానికి, వైద్య సామాగ్రిని సరఫరా చేయాలని ఆరోగ్య మంత్రి అపోలినైర్ యుంబా దేశీయ, విదేశీ భాగస్వాముల సహాయం కోరారు. రోగుల సంఖ్య పెరుగుతూనే ఉంది. పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది. స్థానిక ఎపిడెమియాలజీ ప్రకారం, ఈ వ్యాధి మహిళలు, పిల్లలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నట్లు పేర్కొంది. మరణాల సంఖ్య వేగంగా పెరుగుతోందని, ఒక్క నవంబర్ 25వ తేదీన దాదాపు 67 మరణాలు నమోదైనట్లు అక్కడి ఆరోగ్య అధికారులు వెల్లడించారు. చైనా నుంచి శరవేగంగా ప్రపంచ దేశాలకు ప్రయాణించిన కోవిడ్ -19 వ్యాప్తితో కోట్లాది మంది ప్రాణాలు వదిలారు. కాంగోలో విజృంభిస్తున్న ఈ కొత్త వైరస్‌ను కట్టడి చేయకుంటే మరోమారు ప్రమదం ముంచుకొచ్చే అవకాశం ఉందని ప్రపంచదేశాలు ఆందోళన చెందుతున్నాయి.

## రేవంత్ రెడ్డి హెూదా, స్థాయిని మరిచి మాట్లడుతున్నారు

మెదటిపేజీ తరువాయి

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నివాళులర్పించిన ఈటల మాట్లాడుతూ... రాజ్యాంగ స్ఫూర్తిని ప్రధాని మోదీ సమున్నతంగా కాపాడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజలకు సేవకులుగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను దగా చేస్తోందని విమర్శించారు. ప్రజలకు ఏం మంచి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందో చెప్పాలన్నారు. ప్రజాక్షేత్రంలో తాము ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామన్నారు. రేవంత్ రెడ్డి ఈ ఏడాది కాలంలో ఏం చేశారని అన్ని వర్గాలు ప్రశ్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ దుర్మార్గాలను ఖండిస్తూ నిర్వహించబోయే సభకు జేపీ నడ్డా హాజరవుతారని తెలిపారు.

## రాష్ట్రంలో చాలా అద్భుతంగా కాంగ్రెస్ పాలన

హైదరాబాద్, డిసెంబర్ 6ప్రజాక్షేత్రం:

డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కానుంది. బీఆర్ఎస్ నేతల విమర్శలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చాలా అద్భుతంగా కొనసాగుతోందని.. అది ఓర్వలేక బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేసిందని మండి పడ్డారు. ప్రజలపై భారం వేయకుండా ఆర్థిక శాఖను ముందుకు కొనసాగిస్తున్నాం అన్నారు. ప్రపంచ వాతావరణం వల్ల గ్రీన్ ఎనర్జీ పై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టిందని.. త్వరలోనే కొత్త విద్యుత్ పాలసీ తీసుకురాబోతునాం అని భట్టి విక్రమార్క అన్నారు.గత ప్రభుత్వం విద్యుత్ శాఖలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం అని తీవ్రంగా మండిపడ్డారు. ఒక్క యాద్రాద్రి భద్రాద్రి పవర్ ప్లాంట్ల వద్ద గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల ప్రతి ఏటా 170 కోట్లకు పైగా భారం పడిందన్నారు. కొంతమంది స్వార్థం వల్ల విద్యుత్ రంగంలో ఆర్థిక భారం పడుతుందని భట్టి అన్నారు. ఛత్తీస్ ఘడ్ ఒప్పందాల వల్ల 630 ఆర్థిక భారం ప్రభుత్వం పై పడుతుందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిచేసి యాదద్రిలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అనుసంధానం చేయబోతున్నాం అని అన్నారు. గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాల వల్ల విద్యుత్ డిస్కంల పై దాదాపుగా 10వేల కోట్ల భారం పడుతుందని విమర్శలు గుప్పించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 24 గంటల కరెంటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 50లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. భవిష్యత్తులో అన్ని రకాల విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు లేకుండా చర్యలు తీసుకున్నామని. అన్ని రంగాలతో కూడిన విజన్ డాక్యుమెంట్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ తయారు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా 1.28 కోట్ల దరఖాస్తులు ప్రజా పాలనలో వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.


## డాలర్‌కు ప్రత్యామ్నాయం లేదు

మెదటిపేజీ తరువాయి

ఆ దేశాలు ఉత్పత్తి చేసే వస్తువులపై పన్నులు 100 శాతం పెంచుతామని స్పష్టం చేశారు. బ్రిక్స్ దేశాల ప్రయత్నాలను తాము ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉంటామని, డాలర్‌కు దూరంగా జరిగే దేశాలకు అమెరికా ఆర్థిక వ్యవస్థలో చోటుండదని హెచ్చరించారు. అమెరికాకు ఎగుమతుల విషయం మర్చిపోవాల్సి వస్తుందని వివరించారు. అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ దేశాల సదస్సులో అంతర్జాతీయ లావాదేవీలలో డాలర్‌కు బదులుగా స్థానిక కరెన్సీ వాడాలని నిర్ణయించాయి. దీనివల్ల స్థానిక కరెన్సీ బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డాయి. ఈ సమావేశంలో ఈజిప్ట్, ఇరాన్, యూఏఈ ఈ ప్రతిపాదనకు అంగీకారం తెలిపాయి. ఓ డిక్లరేషన్‌పై బ్రిక్స్ దేశాలు సంతకం చేశాయి. దీనిపై తాజాగా ట్రంప్ స్పందిస్తూ ఇండియా సహా బ్రిక్స్ దేశాలకు హెచ్చరికలు జారీ చేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించిన రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ

- బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ శంకర్ పల్లి మండల అధ్యక్షులు



శంకర్ పల్లి డిసెంబర్ 06(ప్రజాక్షేత్రం):

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా మేధావి అని అంటరానితనం,కుల నిర్మూలన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈర్లపలి మాజీ ఉప సర్పంచ్ భాస్కర్, శ్రీనివాస్, పర్మమేష్, హరిష్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు

మెదటిపేజీ తరువాయి

పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినట్లు సీఎం పునరుద్ఘాటించారు. హైదరాబాద్ అంటేనే డ్రగ్స్ విక్రయాలు నిర్వహించేందుకు భయపడే రీతిలో పోలీసులు విధులు నిర్వర్తించాలని సీఎం సూచించారు. అలాగే విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కూడా పోలీస్ శాఖ కూడా తన వంతు భాద్యత వహించాలని సీఎం సూచించారు. ట్రాఫిక్ విధుల్లోకి ట్రాన్స్ జెండర్స్ ను తీసుకొని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, సమాజ నిర్లక్ష్యానికి గురైన వారి విధులను పోలీస్ శాఖ సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు. ఉగ్రవాదుల ముప్పు సమయంలో గ్రేహౌండ్స్ బలగాలు ప్రాణాలు అర్పిస్తే వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తూ తోడ్పడుతుందన్నారు. తెలంగాణ హెూం గార్డ్స్ కి జీతాలు పెంచినట్లు సీఎం శుభవార్త చెప్పారు. ఎవరైనా హెూం గార్డ్స్ విధుల్లో ప్రాణాలు అర్పిస్తే, వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు అందిస్తామన్నారు. అంతేకాకుండా వారికి హెల్త్ కార్డ్ లు కూడా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, కొత్త సంవత్సరంలో నూతన ఆదేశాలు అమలవుతాయని సీఎం అన్నారు. పోలీస్ కుటుంబాల పిల్లల చదువుల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, అందుకు 50 ఎకరాలలో స్కూల్ నిర్మించడం జరుగుతుందని, హెూం గార్డ్ నుండి డీజీపీ స్థాయి అధికారి పిల్లలకు ఉచిత విద్యను కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని సీఎం వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలో సుమారు 94 వేల మంది పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని, వారి కృషి ఉత్తమ విధులతోనే రాష్ట్రం శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ ముందంజలో ఉందని సీఎం అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను (ఎస్‌డీఆర్ఎఫ్) ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హెూంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను కూడా సీఎం ప్రారంభించారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్‌డీఆర్ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. జులై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో సుశిక్షితులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఎస్‌డీఆర్ఎఫ్ ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునికీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్‌డీఆర్ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.

## విద్యార్థుల్ని మేము ఎవరెస్ట్ ఎక్కిస్తుంటే, ప్రభుత్వం పాడె ఎక్కిస్తోంది

మెదటిపేజీ తరువాయి

ప్రభుత్వం కనీసం పూలమాల కూడా వెయ్యట్లేదు. దళితు లందరికీ సమాజంలోని ప్రజలందరికీ స్ఫూర్తినిచ్చే అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలి. దీని వెనుక ఉన్న లక్ష్యాలను రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయాలి. కేవలం కాంగ్రెస్ హై కమాండ్ ఉద్దేశాలతోనే అంబేద్కర్ విగ్రహానికి అవమానం చేస్తున్నారా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "ప్రకాష్ అంబేద్కర్ చేత ప్రారంభించిన మహా విగ్రహానికి ఎందుకు అవమానం చేస్తుంది? తాళాలు వేసి బంధించి కనీసం శుభ్రపరచకుండా ఎందుకు పెట్టింది. బీఆర్ఎస్ పైన అక్కసు ఉంటే దానిని అంబేద్కర్ విగ్రహం పైన ఎందుకు చూపిస్తున్నారు. అంబేద్కర్‌కు నివాళులు అర్పించకుండా అడ్డుకుంటుంది మమ్మల్ని కాదు అంబేద్కర్ వారసులను అంబేద్కర్ ఆలోచన విధానాన్ని. అంబేద్కర్‌కి నివాళులు అర్పించాలనే ఇంగిత సంస్కారం లేని కుసంస్కారి రేవంత్ రెడ్డి. ప్రపంచం అబ్బురపడిన మహా మేధావి అంబేద్కర్ గారిని స్మరించుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడికక్కడో విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నారు. అదే స్ఫూర్తితో దేశానికి ఒక గొప్ప సందేశం ఇచ్చేలా ఏర్పాటు చేసుకున్న 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహం పైన ప్రభుత్వం కావాలని నిర్లక్ష్యం వహిస్తున్నది" అని కేటీఆర్ అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానానికి అంబేద్కర్ విగ్రహానికే కాదు దళితుల అభివృద్ధికి సైతం ఈ ప్రభుత్వం వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నది. దళిత బంధు పెంచి ఇస్తామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చి మోసం చేసింది. దళిత బంధు చెక్కులను రద్దుచేసి వారి జీవితాలను మారకుండా చేస్తున్నది. పేద దళిత గిరిజన బహుజన బిడ్డలను ఉన్నత చదువుల కోసం గత ప్రభుత్వం విదేశాలకు పంపిస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఓర్వలేక వారి ఓవర్సీస్ స్కాలర్షిప్పులను నిలిపివేశారు. తెలంగాణ బిడ్డలు విదేశాల్లో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. గురుకుల విద్యార్థులను మేము ఎవరెస్ట్ ఎక్కిస్తే, ఈ ప్రభుత్వం వారిని పాడె ఎక్కిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వివక్షను చేతగానితనాన్ని దాచిపెట్టడం కోసమే భారత రాష్ట్ర సమితి చేపట్టిన గురుకుల బాటను అడ్డుకుంది" అని కేటీఆర్ తెలిపారు. "ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వంటి నాయకుల పైనా కేసులు పెట్టింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షకుని మాదిరిగా పోజులు కొడుతూ దేశంలో తిరుగుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లో తమను అడ్డుకున్న పోలీసుల పైన ఉక్రోషం వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ, అదే హెూదాలో ఉన్న ఎమ్మెల్యేలను శాసనసభ పక్ష నేతలను తెలంగాణ పోలీసులు అడ్డుకున్న విషయాన్ని గుర్తించాలి. తమ సొంత కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేకంగా నియం తృత్వంగా వ్యవహరిస్తున్న తీరుని గుర్తించాలి. నిజంగానే రాహుల్ గాంధీకి రాజ్యాంగం పైన ప్రేమ ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్న తీరు పైన సద్బుద్ధి ప్రసాదించాలని సూచించాలి" అని కేటీఆర్ అన్నారు. "రానున్న అసెంబ్లీ సమావేశాలను కనీసం నెల రోజులపాటు నిర్వహించాలి. 11 నెలల కాలంలో ఈ రాష్ట్రం సబ్బండ వర్గాలకు చేసిన అన్యాయాలను ప్రశ్నిస్తాము. లగచర్ల అంశం నుంచి మొదలుకొని రాష్ట్రంలో కొనసాగుతున్న ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల అమలులో వైఫల్యం, వ్యవసాయ రంగ సంక్షేమం, ప్రతి అంశం పైనా, ప్రజా సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాము. మా పార్టీ అధ్యక్షులు తెలంగాణ ప్రధాత కేసిఆర్ గారి పైన కాకికూతలు కారుకూతలు మానకుంటే ముఖ్యమంత్రికి ముఖ్యమంత్రి పదవికి కూడా గౌరవం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఇదే ముఖ్యమంత్రి సోనియాగాంధీని అడ్డగోలుగా దూషించిన విషయాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు. రేవంత్ రెడ్డి నోటి తీరు మార్చుకుంటేనే ఆయన పదవికి గౌరవం దక్కుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. తమ ప్రవర్తనతో పదవులకు వ్యక్తులకు గౌరవం వస్తుంది. కానీ అడుక్కుంటే కాదని రేవంత్ రెడ్డి తెలుసుకోవాలి. రేవంత్ రెడ్డి ఏర్పాటు చేస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా కాంగ్రెస్ తల్లి విగ్రహమా చెప్పాలి" అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినప్పుడు విగ్రహాల రూపులు చరిత్రను మారుస్తామంటే ఎవరూ ఒప్పుకోరు. ఉద్యమకాలంలో సబ్బండ వర్గాలు, కవులు, కళాకారులు, మేధావులు అంతా కలిసి తెలంగాణ పరిస్థితిలకు అనుగుణంగా సంస్కృతికి అనుగుణంగా రూపం ఇచ్చిన తల్లి విగ్రహమే తెలంగాణ తల్లి.అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలను దాటుకొని ఒక దేవతను ఊరేగించిన మాదిరి తెలంగాణ తల్లి విగ్రహ స్థాపన చేశాం. రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి రూపు మారుస్తానని తెలంగాణ చరిత్రను మారుస్తానని నీచమైన మనస్తత్వంతో ఈ కుటిల ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఇందిరాగాంధీ భరతమాత విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే తర్వాతి ప్రభుత్వాలు మార్చాయా తెలుగు తల్లిని, కన్నడ తల్లిని మార్చనప్పుడు తెలంగాణ తల్లిని మార్చే కుసంస్కారం భావదారిద్ర్యం రేవంత్ రెడ్డికి ఎందుకు కచ్చితంగా మేము ప్రభుత్వంలోకి రాగానే రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం ఏర్పాటు చేసిన చోట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఘనంగా ఏర్పాటు చేస్తాం. అమరవీరుల స్తూపానికి అంబేద్కర్ సచివాలయానికి మధ్యన ఉండాల్సింది కచ్చితంగా తెలంగాణ తల్లి విగ్రహం. అందుకే రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం పంపాల్సిన చోటికి పంపిస్తాం. తెలంగాణ చరిత్రను మారుస్తామంటే ఊరుకునేది లేదని కేటీఆర్ మండిపడ్డారు.

# హెచ్పీవీ వ్యాక్సిన్ తోనే క్యాన్సర్ మహమ్మారిని తరిమికొట్టగలం

**విశాఖపట్నం, డిసెంబర్ 6(ప్రజాక్షేత్రం):**

హ్యూమన్ పాపిలోమా వైరస్ వాక్సిన్ తోనే మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మహమ్మారిని తరిమికొట్టగలమని కింగ్ జార్జ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద అన్నారు.చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా యూనిట్ సంయుక్తంగా కోటవీధి సమీపంలోని ఫిషర్ మెన్ కమ్యూనిటీ హాల్లో శుక్రవారం ఏర్పాటుచేసిన క్యాన్సర్ నియంత్రణ హెచ్. పి. వి. వ్యాక్సిన్ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివానంద మాట్లాడుతూ 9 నుండి 14 ఏళ్ల లోపు వయస్సు ఉన్న జర్నలిస్టులకు చెందిన ఆడపిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయడం ఎంతో అవసరమని అన్నారు. 40 ఏళ్ల వరకు వ్యాక్సిన్ వేసుకోవచ్చని, గర్భిణీలు, అనారోగ్యంగా ఉన్నవారు వాక్సిన్ వేసుకో రాదన్నారు. భారతదేశంలో 25 శాతం మంది మహిళలు గర్భాశయ ముఖద్వార కాన్సర్తో చనిపోతున్నారని ఈ వ్యాక్సిన్ తోనే క్యాన్సర్ ను తరిమికొట్టగలమని చెప్పారు.ఈ వ్యాక్సిన్ పై అవగాహన పెంచుకోవాలని ఆరు నెలల తర్వాత మరో డోసు వేయించుకోవాలని తెలిపారు.హెచ్పీవీ వ్యాక్సిన్పై అన్ని వర్గాల్లోనూ అవగాహన ఉండాలని ముఖ్యంగా మీడియా ఈ విషయమై విస్తృత ప్రచారం చేసినట్లయితే సమాజానికి ఎంతో ఉపయోగం ఉంటుందని అన్నారు. చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షిరీన్ రహమాన్ మాట్లాడుతూ ఇప్పటికే హెచ్.పి.వి వైరస్ వ్యాక్సిన్ శిబిరాలు వరుసగా నిర్వహిస్తున్నామని జర్నలిస్టులకు చెందిన ఆడపిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయాలని నిర్ణయించి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసామని చెప్పారు.14 ఏళ్ల దాటిన ఆడపిల్లలైతే మూడో డోస్ కూడా వేసుకోవాల్సి ఉంటుందని తెలియజేశారు. క్యాన్సర్ నియంత్రణ వ్యాక్సిన్ తోనే సాధ్యమన్నారు.జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ శిబిరాన్ని ఏర్పాటుచేసిన డాక్టర్ షిరీన్ రహమాన్ ను అభినందిస్తూ జర్నలిస్టుల పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయడం ముదావహమన్నారు.మున్ముందు మరిన్ని సమాజహిత కార్యక్రమాలు ఏపీడబ్ల్యూజేఎఫ్ నిర్వహిస్తుందని అందుకు ప్రతీ ఒక్కరి సహకారం అవసరం అన్నారు.ఏపీడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. శివానంద సహకారంతో జర్నలిస్టుల కోసం మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహిస్తామని అన్నారు.ఆసుపత్రి అభివృద్ధికి ఆయన ఎంతగానో శ్రమిస్తున్నారని ప్రశంసించారు. క్యాన్సర్



వ్యాక్సిన్ శిబిరం నిర్వహణకు సహకరించిన షిరీన్ రహమాన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశానికి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాస్ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సీరం ఇన్స్టిట్యూట్ మేనేజర్ రాంరతన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు ఈరోతి ఈశ్వరరావు చైతన్య స్రవంతి ప్రతినిధులు రుకుయాభాను, ఉమ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.సుమారు 50మందికి పైగా జర్నలిస్టుల పిల్లలు ఈ వ్యాక్సిన్ వేయించుకొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు స్కూల్లో 50ఫీజు రాయితీ

- హర్షం వ్యక్తం చేసిన జర్నలిస్ట్ సంఘం నేత గంట్ల



**విశాఖపట్నం, డిసెంబర్ 6(ప్రజాక్షేత్రం):**

విశాఖ జిల్లాలో అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50% రాయితీ కల్పించాలని పలు జర్నలిస్టు సంఘాలు చేసిన వినతి మేరకు కలెక్టర్ హరేంద్రప్రసాద్ స్పందించారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తరుల విడుదల పట్ల జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖ నగర అధ్యక్షులు పి. నారాయణ, కార్యదర్శి శ్రీనివాసులు ప్రత్యేకంగా హర్షం తెలిపారు. అర్హులైన జర్నలిస్టులంత వారి పిల్లల ఫీజు విషయంలో ఈ రాయితీ ఉత్తర్వులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బిఆర్ఎస్వి గురుకుల బాట నాయకుల అరెస్టు





**సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 6 (ప్రజాక్షేత్రం)**

జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండల్ పరిధిలోని దిగ్వాల్ గ్రామంలో గల సాంఘిక సంక్షేమ పాఠశాల, జూనియర్ కళాశాల వద్దలో బిఆర్ఎస్వి నాయకులను అరెస్టు చేసి కొహిర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంధర్బంగా విద్యార్థి విభాగం జహీరాబాద్ నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు రాకేష్ మట్లాడుతూ... బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు "బిఆర్ఎస్వి గురుకుల బాట" చెప్పటినట్లు తెలిపారు. అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరు అని విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం కోసం వెళ్లిన నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదు అన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సరియైన సదుపాయాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది అన్నారు. విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు నిలబడినట్లు చరిత్రలో లేదు అని హితవు పలికారు. విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి మంచి పౌష్టిక ఆహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్వీ నాయకులు జే.రవి కిరణ్, బండి మోహన్, ఓంకార్, శివప్పా, మధు, ప్రణీత్ రెడ్డి, సందీప్ తదితరుల పాల్గొన్నారు.



## ఫోటో జర్నలిస్టు కృష్ణ పట్లదురుసుగా ప్రవర్తించిన జోగిపేట సిఐ అనిల్ కుమార్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి




**సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 6 (ప్రజాక్షేత్రం)**

టి యు డబ్ల్యూ జే (ఐ జే యు సంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరి అధ్యక్షులు జిల్లా జర్నలిస్టులు శుక్రవారం సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ను కలిసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు సిఐ అనిల్ కుమార్ వ్యవహరించిన తీరును జర్నలిస్ట్ సంఘం నాయకులు జిల్లా ఎస్పీకి వివరించారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్య తీసుకోవాలని ఎస్పీనికోరారు ఈ ఘటనపై అడిషనల్ ఎస్పీతో విచారణ జరిపించి తగిన చర్య తీసు కుంటామని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ జర్నలిస్టు సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐజేయు )జిల్లా సంఘం అధ్యక్షులు యాదగిరి ప్రధాన కార్యదర్శి విష్ణు జర్నలిస్ట్ హౌస్ సైట్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమర్ హుస్సేన్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపా ధ్యక్షులు సిద్ధిక్ జిల్లా సంఘం నాయకులు అజిత్ ఆరిఫ్ తదితరులు పాల్గొ న్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరును కలిసి జోగిపేట సిఐ అనిల్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అంద జేశారు

## అంబేద్కర్ 68వ వర్ధంతిలో పాల్గొన్నారు పలువురు టిడిపి నాయకులు

**ప్రత్తిపాడు డిసెంబర్ 6 ప్రజాకేత్రం ప్రతినిధి**




కాకినాడ జిల్లా పత్తిపాడు నియోజవర్గం ప్రత్తిపాడు అంబేద్కర్ జంక్షన్ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ బాబా సాయిభ్ అంబేద్కర్ వర్ధంతి సంద ర్భంగా మహనీయుడు విగ్రహానికి పూలమాలవేసి టీడీపీ. సీనియర్ నాయ కులు.కొమ్ముల కన్నబాబు. లాయర్మధుబాబు. రావూరితాతాజీ. పోలి శెట్టి శ్రీను.మూర చిన్ని బాబు.చెట్టి బత్తుల నానిబాబు. ఘన నివాళులర్పించారు.

## భారతరత్న ప్రపంచ మేధావి భీమ్‌రావ్ రామ్‌జీ డా" అంబేద్కర్‌కి ఘన నివాళ్ళు అర్పించిన బస్వాపురం అంజయ్యగౌడ్

**మొయినాబాద్ డిసెంబర్ 6 (ప్రజా క్షేత్రం)**

మండలంలోని నక్కలపల్లి గ్రామంలో డా " భీం రావ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ సినియర్ నాయకులు బస్వాపురం అంజయ్య గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు (భీమ్ రావ్ రామ్‌జీ అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891 – 6 డిసెంబర్ 1956) భారత రాజ్యాంగం మరియు అసెంబ్లీ చర్చల ఆధారంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన కమిటీకి అధ్యక్షత వహించిన ఒక భారతీయ ఆర్థికవేత్త, న్యాయవేత్త, సంఘ సంస్కర్త మరియు రాజకీయ నాయకుడు.న్యాయ మరియు న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారు .బాంబే విశ్వవిద్యాలయంలోని ఎల్ఫిన్‌స్టోన్ కళాశాల నుండి పట్టభద్రుడయ్యాక , అంబేద్కర్ కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఆర్థిక శాస్త్రాన్ని అభ్యసించారు , వరుసగా 1927 మరియు





1923లో డాక్టరేట్‌లు అందుకున్నారు మరియు 1920లలో ఏ సంస్థలోనైనా అలా చేసిన కొద్దిమంది భారతీయ విద్యార్థులలో ఒకరు. 1990లో అంబేద్కర్‌కు మరణానంతరం భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రదానం చేయబడింది.అని ఆయన అన్నారు ఈ య్యెక్క కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు బి అంజయ్య గౌడ్, ఏం బిమయ్య, ఏం శ్రీకాంత్, ఏం రాజు, ఏం రాములు, ఏం కిష్టయ్య, ఏం శేఖర్, ఏం రవి ,తదితర నాయకులు పాల్గొన్నారు.

## వెలుగు ఫోటోగ్రాఫర్ పై జోగిపేట సిఐ దురుసు ప్రవర్తన

- మంత్రి ప్రోగ్రాం కవరేజ్ చేయనీయకుండా బయటకు నెట్టేసిన పోలీసులు

**సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 6 (ప్రజాక్షేత్రం)**

మంత్రి దామోదర్ ప్రోగ్రాం కవరేజ్ చేసేందుకు వెళ్లిన వెలుగు ఫోటోగ్రాఫర్ కృష్ణపై జోగిపేట సిఐ దురుసుగా ప్రవర్తించారు. ప్రోగ్రాంలో ఫోటోలు తీయనియకుండా పోలీసులచే బయటికి నెట్టివేయించి అత్యుత్సాహం ప్రదర్శించారు. సంగారెడ్డి జిల్లా





ఆందోల్ మండలంలో గురువారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో జరుగిన సమావేశంలో పాల్గొనగా, ఆ ప్రోగ్రాంకు వెళ్లి ఫోటోలు తీస్తున్న ఫోటో గ్రాఫర్ క్రిష్ణపై జోగిపేట సీఐ అనిల్ కుమార్ అడ్డుకున్నారు. అక్కడే ఉన్న పోలీస్ సిబ్బందిచే బయటకు నెట్టి వేయిస్తుండగా మిగతా ఫోటోగ్రాఫర్లు కలుగజేసుకోగా వారిని కూడా బయటికి పంపించే ప్రయత్నం చేశారు. మంత్రి పిలిస్తేనే ఇక్కడకు వచ్చాము.. బయటకు ఎందుకు పంపిస్తున్నారని ఫోటోగ్రాఫర్ కృష్ణ నిలదీయడంతో ఆ గ్రహించిన సీఐ నోటికొచ్చిననట్టు ధూర్భాషలాడి బయటకు పంపించారు. సిఐ అనిల్ తీరుపై జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి ఫోటోగ్రాఫర్లు ఫిర్యాదు చేశారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా హత్నూర మండలంలోని

## దౌల్తాబాద్ చౌరస్తాలో అంబేద్కర్ గారికి పూలమాలవేసి నివాళులు

**సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం డిసెంబర్ 6 (ప్రజాక్షేత్రం)**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మైసగళ్ల బుచ్చంద్ర మాదిగ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషిచేయాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబే ద్కర్ అణగారిన కులాలు జనాభా దామాషా రిజర్వేషన్ ఫలాలు పొందాలని కలలు కన్నాడు కింది స్థాయి వరకు రిజర్వే షన్ ఫలాలు అమలు జరగాలని కోరుకున్నాడు అందరికీ సామా జిక న్యాయం జరగాలని కోరుకున్న మహోన్నత వ్యక్తి త్యాగశీలి అయిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రకుల పేదల కోసం పోరాటం చేసిన ఏకైక సామాజిక నీతి సూర్యుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి జోహార్ జోహార్లు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి పిజిల్లా కార్యదర్శి గంధగల ప్రసాద్మాదిగ గౌరవ అధ్యక్షులు వీరన్న





మాదిగ జిల్లా సహాయ కార్యదర్శి సాయిలు మాదిగ మండల జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ మాదిగ బీఎస్పీ నర్సాపూర్ కో కన్వీనర్ పవన్ కుమార్ మాదిగ మరియు సీర్గాపూర్ మండల కన్వీనర్ నవీన్ మాదిగ కృష్ణ మాదిగ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆపదలో నేను ఉన్నాను అంటున్న మురళి కృష్ణంరాజు



**ప్రత్తిపాడు డిసెంబర్ 6 ప్రజా క్షేత్రం ప్రతినిధి**

ప్రతిపాడు మండలం, ధర్మవరం గ్రామంలో జువ్వల ముసలయ్య అబ్బాయి శేఖర్ ని పలకరించి, ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని, 5000 ఆర్థిక సాయం చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి , కోలా తాతబాబు , బొల్లు నాగేశ్వరరావు , పోగనాటి వెంకటేశ్వరరావు , వార్డు నెంబర్ కుప్పిన శ్రీను , వార్డు నెంబర్ గోనగాల గోపి , బొల్లు సత్యాలు , జువ్వల దొరబాబు , యాళ్ల యేసు , ముదదా యేసు , దడాల నాగభూషణం , రాపా రాజేష్ , అంబటి గణేష్ , తోట భాస్కరరావు , మగాపు శివ మరియు ముఖ్య నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు

### జిల్లా ఎస్.సి విభాగం అధ్యక్షులు బోని శివరామకృష్ణ

## నిర్వహణలో డా.బి.ఆర్. అంబేద్కర్ గారి వర్ధంతి

**విశాఖపట్నం, డిసెంబర్ 6(ప్రజాక్షేత్రం):**



విశాఖ పట్నం , LIC బిల్డింగ్ జంక్షన్ లో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద డా.బి.ఆర్. అంబేద్కర్ గారికి మాజీ మంత్రివర్యులు , జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేయర్ శ్రీమతి హరి వెంకటకుమారి , మాజీ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, చింతలపూడి వెంకటరామయ్య, అన్నంరెడ్డి అదీప్ రాజ్ , పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవి రెడ్డి , డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ , రాష్ట్ర అనుబంధం విభాగం అధ్యక్షులు జాన్ వెస్లీ, పేర్ల విజయ చంద్ర పార్టీ ముఖ్య నాయకులు వుడా రవి, మొల్లి అప్పారావు, ద్రోణం రాజు శ్రీ వత్సవా, పేడాడ రమణి కుమారి, నడింపల్లి కృష్ణంరాజు, సతీష్ వర్మ, రామన్న పాత్రుడు, అల్లంపల్లి రాజాబాబు, సుజాత సత్యనారాయణ , దేవరకొండ మార్కండేయులు, మారుతి ప్రసాద్, బోని బంగారు నాయుడు , తుళ్ళి చంద్ర శేఖర్ , కార్పొరేటర్లు బిపిన్ కుమార్ జైన్ , శశికళ, రెయ్యి వెంకట రమణ , పళ్ళ దుర్గ, లింగం శ్రీను, కనక రెడ్డి , బి.పద్మావతి, శంకవరం ప్రసాదు , అప్పన్న తదితరాలు పాల్గొన్నారు.

## ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడమేనా ప్రజా పాలన!

- బీఆర్ఎస్ జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్




**పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 6 (ప్రజాక్షేత్రం)**

ప్రభుత్వ అసమర్థత విధానాలను ప్రశ్నించే వాళ్ళను అరెస్ట్ చేసి గొంతు నొక్కడమే ప్రజా పాలనా అని పటాన్చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్ అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసనగా వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావును పోలీసులు అదుపులోకి తీసుకొని, అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. ఈ కార్యక్రమం లో సొసైటీ డైరెక్టర్ మోహన్,మాజీ సర్పంచ్ జనార్ధన్,జనరల్ సెక్రటరీ శ్రీధర్ గౌడ్,విలేజ్ ప్రసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, యువత అధ్యక్షులు అది రామకృష్ణ, భ్రమెన్ దర్గౌడ్,శ్రీకాంత్గౌడ్, పాషా, యాదయ్య,రమేష్, బిక్షపతి, నిఖిల్ గౌడ్, రాకేష్ తదితరుల ను అరెస్ట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ఆరు గ్యారెంటీలంటూ ప్రజలకు ఇచ్చిన హామీలు
# కాంగ్రెస్ పార్టీ అమలు చేయకుండా సంబరాలు చేయటం విడ్డూరం

- ఏం ఘనకార్యం చేసామని ఈ సంబరాలు. ఏం పథకాలు అమలయినవి అని ప్రజలు సంబరాలు జరుపుకోవాలి.
- ఈ సంబరాలు కాంగ్రెస్ నాయకులు జరుపుకునే సంబరాలే గాని, తెలంగాణ ప్రజలు జరుపుకునే సంబరాలు కావు.
- సున్నం నాగ మణి మాజీ Z.P.T.C మరియు మోరంపూడి అప్పారావు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డిమాండ్.

**ములకలపల్లి డిసెంబర్ 6 (ప్రజాక్షేత్రం):**

అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శనగ పాటి సీతారాములు గారి నివాసంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు అధ్యక్షతన సున్నం నాగమణి మాజీ జడ్పిటిసి హాజ రై,ఈ సమావేశాన్ని ఉద్దేశించి సున్నం నాగమణి ,మోరంపూడి అప్పా రావు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు(6) గ్యారెంటీల పేరిట ప్రజల్లోకి వెళ్ళింది.





అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల అమలులో పూర్తిగా విఫలమైంది. మహిళలకు ఆర్టీసీ ప్రయాణం మిన హాగృహజ్యోతి , ఉచిత గ్యాస్ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయింది.రైతు భరోసా ఎడాదికి 15 వేలు అటకెక్కింది. 4 వేలు ఆసరా పెన్షన్ ఊసే లేదు. ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామన్నారు ఇంత వరకు మొదలుకాలేదు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్ విషయంలో చాలామంది తమకు ఇవ్వట్లేదు అంటు న్నారు. రూ.500 గ్యాస్ కూడా చాలామందికి ఇవ్వట్లేదు. మహిళలకు కళ్యాణ లక్ష్మికి ఇస్తామన్న తులం బంగా రం ఇవ్వటం లేదు.18 సంవత్సరాలు నిండిన చదువుకునే ఆడపిల్లలకు ఎలక్ట్రిక్ స్కూటర్ ఊసే లేదు.నెలకు 40 00 వేలు నిరుద్యోగ భృతి ఊసే లేదు. కౌలు రైతులకు ఏడాదికి 15వేలు ఊసే లేదు.రైతు కూలీలకు ఏడాదికి 12 వేలు ఊసే లేదు.అంగన్వాడి టీచర్లకు నెలకు 18వేలు ఊసే లేదు. 2లక్షల రైతు రుణ మాఫీ పూర్తి స్థాయి లో జరగలేదు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2500 ఇస్తామని మోసగించా రు.ఇచ్చిన మాట ప్రకా రం ఆరు గ్యారెంటీలు తక్షణమే అమలు చేయాలని మండల బిఆర్ఎస్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో శనగపాటి మెహరామణి మాజీ ఎంపీటీసీ.బండి కొాము రయ్య బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శనగపాటి సీతారాములు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు. పుష్పాల చంద్రరావు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు. పుష్పాల హనుమంతు గ్రామ కమిటీ అధ్యక్షుడు బైటిరాజేష్ మాజీ సర్పంచ్ పుష్పాల సాయి గడ్డం నతానీయేలు.తానం కృష్ణ గోలి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



### క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించిన
## ఐటీడీఏ పీ.ఓ ,ఎమ్మెల్యే జారె



**దమ్మపేట డిసెంబర్ 6 (ప్రజాక్షేత్రం):**

మండలం కేంద్రంలోని అంకంపాలెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ఆటల కోసం ప్రత్యేకంగా స్థలం లేనందువలన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు విషయం తెలుసుకొని ఆట స్థలం ఏర్పాటుకై ప్రత్యేక దృష్టి సారించి అదే గ్రామానికి చెందిన వగ్గెల జనార్ధన్ రావు గారిని సంప్రదించగా వారికి పాఠశాల పక్కన ఉన్నటువంటి స్థలంలో కొంత భాగం విరాళం ఇచ్చారు ఆ స్థలాన్ని విద్యార్థినిల కోసం వినియోగంలో తీసుకొచ్చి ఈరోజు భద్రాచలం ఐటిడిఏ పిఓ బి రాహుల్ ఐఏఎస్ గారు స్థలదాత వగ్గెల జనార్ధన్ రావు గారితో కలసి క్రీడా స్థలాన్ని ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం సమావేశం నిర్వహించి విద్యార్థులను ఉద్దేశించి ప్రముఖులు ప్రసంగించి స్థలదాత జనార్ధన్ రావు గారిని ప్రత్యేకంగా అభినందించి ప్రభుత్వం తరఫున పాఠశాల యాజమాన్యం తరపున కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఐటీడీఏ పీవో గారు పాఠశాల విద్యార్థినులతో కలసి ఎమ్మెల్యే గారు మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించిబహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్ గారు, స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్‌కు ఘన నివాళులు



**ప్రత్తిపాడు డిసెంబర్ 6 ప్రజాక్షేత్రం ప్రతినిధి**

కాకినాడ జిల్లా పత్తిపాడు నియోజవర్గం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన లిప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు లి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి , కోలా తాతబాబు , బొల్లు నాగేశ్వరరావు , పోగనాటి వెంకటేశ్వరరావు , వార్డు నెంబర్ కుప్పిన శ్రీను , వార్డు నెంబర్ గోనగాల గోపి , బొల్లు సత్యాలు , జువ్వల దొరబాబు , జువ్వల ముసలయ్య , యాళ్ల యేసు , ముదదా యేసు , దడాల నాగభూషణం , రాపా రాజేష్ , అంబటి గణేష్ , తోట భాస్కరరావు , మగాపు శివ మరియు ముఖ్య నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారె



**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 6 (ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిసరాలు తరగతిగదులు వంటశాలను పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఉత్తమ ఫలితాలు రాబట్టేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్



**చింతపల్లి డిసెంబర్ 6(ప్రజాక్షేత్రం)**

భారత స్వతంత్ర సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా నేడు చింతపల్లి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి సేవలు కొనియాడిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచ్ ముచ్చర్ల యదగిరి,కో ఆప్షన్ సభ్యులు జహంగీర్, రియాజ్ పాషా,కోశాధికారి కొండల్ యాదవ్, గోవిందు రవి, మాజీ ఎంపీటీసీలు కాసారపు శ్రీనివాసులు, నర్సింహా,చెట్టుపల్లి రాములు,గార్లపాటి వెంకటయ్య, అరెకంటి జగన్, ఎల్లంకి కిషన్,చెట్టుమల్ల చిరంజీవి తందితరులు పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మిని దర్శించుకున్న వాసుపల్లి కుటుంబం...

- జనంలోకి జగన్.. విజయవంతం కావాలి
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

**విశాఖపట్నం, డిసెంబర్ 6(ప్రజాక్షేత్రం):**

దక్షిణ నియోజకవర్గం బురుజుపేటలోవెలిసిన ఉత్తరాంధ్ర కల్ప వల్లి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే నియోజ కవర్గం వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ శుక్రవా రం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారికి స్వహ స్తాలతో ప్రత్యేక పూజలు చేసి వేడుకున్నారు. మార్గశిర మాసోత్స వాలు సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. ప్రతి ఏటా అమ్మవారికి మార్గ శిర మాసోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారన్నారు. విశాఖను చల్ల ని చూపులతో కాపాడే కనకమహాలక్ష్మి మాజీ ముఖ్యమంత్రి జగ న్మోహన్‌రెడ్డి పేదలకు, పార్టీకి అండగా సంక్రాంతి అనంతరం



శ్రీకారం చుట్టిన "జనంలోకి జగన్" కార్యక్రమం విజయవంతం కావాలని అమ్మవారిని ప్రార్ధించారు. అలాగే జగనన్న కుటుంబా నికి, దక్షిణ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు అమ్మవారి కరుణాకటాక్షం కలిగి ఉండాలని వాసుపల్లి గణేష్ కుమార్ ఆకాంక్షించారు. వాసుపల్లి గణేష్ కుమార్ సతీమణి ఉషారాణి, పెద్ద కుమారుడు సూర్య, సౌందర్య రాశి దంపతులు, చిన్న కుమారుడు సాకేత్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

# మహనీయునికి ఘననివాళి

**పెద్దేముల్ డిసెంబర్ 6(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ గ్రామంలోని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో, అంబ ద్కర్ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అంబేద్కర్ కొందరి వాడు కాదని, అందరివాడు అని, కుల,మత, పేద, ధనిక, స్త్రీ, పురుష, వర్ణ భేదం లేకుండా ఈ దేశంలో నివ సిస్తున్న ప్రతి పౌరునికి అన్ని రకాల స్వేచ్ఛ హక్కులను కల్పించా దని ఆయన సేవలను కొనియాడారు. అంతేకాకుండా ఈరోజు మనమందరం చదువుకుంటున్నామంటే కేవలం అంబేద్కర్ భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో విద్య హక్కు కల్పించడంతోనే మనం చదువుకోవడానికి సాధ్యపడిందని అన్నారు. అదేవిధంగా బడుగు బలహీన వర్గాల ఉనికి కోసం ఆయన ఎంతగానో శ్రమించాడని, పడరాని పాట్లు పడి, ఎన్నో అవమానాలు, ఆటంకాలను ఎదుర్కొని, ఈ దేశంలోఎవరు చదువలేనన్ని ఉన్నతమైన చదువులు చదివి, ప్రపంచ దేశాలలోకెల్ల అతి పెద్ద రాజ్యాంగాన్ని యావత్తు భారతదేశానికి అందించి, భారతదేశ ప్రజల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించు




కున్నారని అభివర్ణించారు. మనమందరం కూడా ఆయన అడుగు జాడల్లో నడిచి భావితరాలకు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ ఉపాధ్యక్షుడు బి. కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం. బాల రాజ్, పెద్దలు కోళ్ల పెంటప్ప, నక్క రాజరత్నం, డివై నరసింహు లు, రియాజ్, విట్టల్, యూత్ సభ్యులు.. కే. బాలరాజు, కోళ్ల గోపాల్, బి. శ్రీనివాస్, దేవదాస్, డి శ్రీనివాస్, బి సంజీవ్, బి. అంజి.. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి
## దొడ్డరమేష్ గారి చిన్నమ్మ గారికి నివాళులర్పించిన -మెచ్చ



**దమ్మపేట డిసెంబర్ 6 (ప్రజాక్షేత్రం):**

అశ్వారావుపేటనియోజకవర్గం దమ్మపేటమండలం ముష్టిబండ గ్రామంలో మండల సీనియర్ నాయకులు ఉడతనేని విశ్వేశ్వర రావు,మధు,రవి గారి అమ్మ గారు మండల బి ఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్ గారి చిన్నమ్మ సత్యవతి గారు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ ఈరోజు ఉదయం వారి నివాసంలో మృతి చెందగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గారు.ఈ కార్యక్రమంలో దొడ్డ శ్రీనివాస్ రావు, దొడ్డ చిన్న సత్యనారాయణ, కుకలకుంట రవి, బండారుపల్లి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

### భారత జనతా పార్టీ నాంపల్లి ఆధ్వర్యంలో
## అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**నాంపల్లి డిసెంబర్ 6(ప్రజాక్షేత్రం)**

నాంపల్లి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ గారికి పూలమాల వేసి శ్రద్ధాంజలి గటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా, యువమోర్చ మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, వడ్లకొండ మల్లయ్య, పొలగోని శ్రీకాంత్ గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు



## శ్రీ లక్ష్మీనరసింహం పుస్తక ఆవిష్కరణ

- భవిష్యత్తులో విద్యార్థులకు, సమాజానికి ఉపయోగపడే పుస్తకాలు రాస్తానని.. డీఎన్ఆర్ వెల్లడి.
- పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



**పెద్దేముల్ డిసెంబర్ 6(ప్రజాక్షేత్రం):**

ప్రముఖ కవి ధ్యావరీ నరేందర్ రెడ్డి రచించిన శ్రీ లక్ష్మీనరసింహం భక్తి గజల్లు అనే పుస్తకాన్ని హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్" డోలాముఖి ఫిలిమ్స్ ప్రొడక్షన్స్" కార్యాలయంలో శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కవి నరేందర్ రెడ్డిని శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రముఖ సినీ దర్శకుడు వేణు ఊడుగుల మాట్లాడుతూ.. ద్యావరి నరేందర్ రెడ్డి, తెలుగు గజల్ రచనలో 20 సంవత్సరాలుగా విశేషమైన కృషి చేస్తూ.. భక్తి, అభ్యుదయ, సామాజిక, ప్రణయాభావాలతో కూడిన గజల్లు వ్రాయడం ఎంతో అభినందనీయం అని ఆయన కొనియాడారు.తెలుగు భాషలో భక్తి గజల్లు వ్రాయడంలో, కొత్త బాటలు వేసి ఇతర కవులకు మార్గదర్శిగా నిలుస్తున్నారని అందుకు మేము గర్వపడుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత నాగేశ్వరరావు పూజారి, ప్రముఖ గజల్ గాయని డా.స్వరూపారెడ్డి, గాయకుడు దివాకర్, వికారాబాద్ జిల్లా అధ్యాపకుల సంఘము అధ్యక్షుడు టి. మహేందర్, బీజేపీ యువ నాయకులు పి.రాము తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి హరీష్ రావు
## అక్రమ అరెస్టను తీవ్రంగా ఖండిస్తున్నాం

- మాజీ మండల్ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు జగదీశ్వర్



**సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 6 (ప్రజాక్షేత్రం)**

జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝర సంఘం మండలం మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్ అన్నారు మాజీ మంత్రి హరీష్ రావుని అక్ర మంగా అరెస్టు చేయడం చాలా అన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను ఈ విదంగా అధికార బలంతో పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమంగా అరెస్ట్లు చేస్తు బి.ఆర్.ఎస్ కార్యకర్తలను బయపెట్టాలని చూస్తున్నది. ఎవ్వరు భయపడేది లేదు ఇది పూర్తిగా అప్రాజాస్వామికం అక్రమ అరెస్ట్ లతొ ప్రశ్నిచే గొంతులను ఆపాలని చూడటం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనం ఈ విదంగా అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ప్రభుత్వం ఇలానే అంచివేత ధోరణి అవలంబిస్తే రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.

### ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్
## అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు....





**సంగారెడ్డి జిల్లాడిసెంబర్ 6 (ప్రజాక్షేత్రం)**

జహీరాబాద్ నియోజకవర్గం లోని కోహీర్ మండల పరిధిలోని దిగ్వాల్ గ్రామంలో విశ్వ మేధావి అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించిన మహానేత భారత రాజ్యాంగాన్ని ప్రాణం పోసిన ఆర్థికవేత్తుడు న్యాయ రాజా నీతిజ్ఞుడు భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన మహా మేధావి భారతరత్న డా. బి. ఆర్ అంబేద్కర్ ఆ మహనీయునికి 68 వర్ధంతి సందర్భంగా దిగ్వాల్ గ్రామంలో లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోహీర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామలింగారెడ్డి, ప్రిన్సిపల్ జనార్దన్, రామ్ చందర్ భీమ్ వంశీ, భార్గవి, మాధవి, అంబేద్కర్ సంఘం నాయకులు యాదగిరి, ప్రవీణ్, రాములు, వెంకన్న, అశోక్, ఓంకార్, ఆనంద్, అభిలాష్, మోహన్, పాఠశాల విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చూపించిన దారిలో నేటి సమాజం ముందుకు నడవాలి

### - ముత్యాల సునీల్ కుమార్



**భీంగల్ డిసెంబర్ : 6 (ప్రజాక్షేత్రం):**

భారతరత్న,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భీంగల్,కమ్మర్ పల్లి మండల కేంద్రాలలో అంబేద్కర్ విగ్రహాలకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చూపించిన దారిలో నేటి సమాజం ముందుకు నడవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణలో అరాచక ప్రాంతంలో నడుస్తుంది..



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6 ( ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ నేతలను బిఆర్ఎస్ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి తీవ్రంగా ఖండిస్తున్నారు. ఆయనతోపాటు బిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు సర్వరాజ్, పర్వేజ్,ఏజస్, సల్మాన్, అనాజ్ తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన ఐద్వా మహిళా సంఘం

**నిజామాబాద్ డిసెంబర్:06(ప్రజాక్షేత్రం):**



బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించి మన కు ఇచ్చినటువంటి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అట్టడుగు కులాలు అనుభవిస్తున్న అణిచివేతను గ్రహించి వాటి నుండి విముక్తి పొందడం కోసం తన జీవితాన్ని త్యాగం చేసి ఈరోజు భారత దేశం లో మహిళలు సమాజంలో సగంభాగం అని మహిళలు చదువుకుంటే భారతదేశాన్ని తీర్చిదిద్దుతారని మహిళలకు ఓటు హక్కు ఉంటే సమాజాన్ని పరిపా లిం చాల్సినటువంటి నాయకుల్ని వారే ఎన్నుకుంటారని పార్లమెంటులో 50 శాతం మహిళలు ఉండాలని తాను ఎదుర్కొన్న అవమానాన్ని అవహేళ నన్ని ఏ అట్టడుగు కులాల వాళ్ళు ఎదుర్కోవద్దని తన జీవితాన్ని త్యాగం చేసి అందించినటువంటి భారత రాజ్యాంగాన్ని కొంతమంది తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సినటువంటి బాధ్యత భారతీయులందరికీ పైన ఉంది అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు.జిల్లా అధ్యక్షురాలు అనిత జిల్లా కమిటీ సభ్యులు వనజ మాధవి తదితరులు పాల్గొన్నారు

# టెక్నాలజీ - ఇన్నోవేషన్‌పైనే ఫోకస్

- అవే అభివృద్ధికి ప్రధాన వనరులు
- నాలెడ్జ్ హబ్‌గా ఏపీని నిలపడమే లక్ష్యం
- డీప్ టెక్ ఇన్నోవేషన్ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు



**విశాఖపట్నం, డిసెంబర్ 6(ప్రజాక్షేత్రం):**

అత్యాధునిక సాంకేతికత ఇన్నోవేషన్ అభివృద్ధికి దోహదం చేస్తాయని, ఈ విషయంలో ముందుండాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా నిలిపాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖపట్నంలో శుక్రవారం.. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ నేతృత్వంలో నిర్వహించిన 'నేషనల్ కాంక్లేవ్ ఆన్ డీప్ టెక్ ఇన్నోవేషన్' సదస్సులో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 'షేపింగ్ ది నెక్స్ట్ ఎరా ఆఫ్ గవర్నెన్స్' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని ఎలా అభివృద్ధి చేశామనేది వివరించారు. ఇంకా ఏమన్నారంటే..... 1996లో ఐటీ గురించి మాట్లాడిన నేను, ఇప్పుడు డీప్ టెక్ గురించి మాట్లాడటం సంతోషంగా ఉంది. ఐటీ రంగంపై ఎలాంటి అంచనాలు లేకపోయినప్పటికీ ముందుచూపు వల్లే ఆ రంగంలో మేటిగా నిలిచాం. నాడు పైసా ఖర్చు లేకుండా కేవలం భూమి మాత్రమే ఇచ్చి పీపీపీ విధానంలో హైటెక్ సిటీ నిర్మించాం. నాడు ఉమ్మడి రాష్ట్రానికి కంపెనీలు తీసుకురావడానికి అమెరికా వెళ్లి ఐటీ పెద్దలను కలిసి భారతీయుల్లో ఉన్న సాంకేతిక నైపుణ్యం గురించి వివరించాను. అప్పటి వరకు 20 విద్యా సంస్థలు కూడా లేని రంగారెడ్డి జిల్లాలో 200 నుండి 250 ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటయ్యేలా ప్రోత్సహించాం. నాడు మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్ ఎలా తీసుకొచ్చానో మీ అందరికీ తెలుసు. ప్రస్తుతం అందరం డీప్ టెక్ గురించి మాట్లాడుతున్నాం. టెక్నాలజీ అనేది ఒక విప్లవం లాంటిది. నేను స్మార్ట్ ఫోన్ల ప్రాధాన్యత గురించి మాట్లాడితే నన్ను ప్రశ్నించారు. కానీ నేడు మన జీవితంలో టెక్నాలజీ భాగమైంది. ఐటీని ఉపయోగించుకోకపోయి ఉంటే ఆర్థిక వ్యవస్థలో మిగతా దేశాలతో పోటీ పడేవాళ్లం కాదు. ఇక డీప్ టెక్‌లో ఏఐ, బ్లాక్‌చెయిన్, మెషిన్ లెర్నింగ్, క్వాంటం కంప్యూటింగ్ వంటి విధానాలు వచ్చాయి. వీటన్నింటినీ ఇప్పుడు ఎలా ఉపయోగించాలనేది ముఖ్యం.రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేస్తాం. ఇకపై ప్రతి 3 నెలలకు ఒకసారి డీప్ టెక్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తాం. భారతదేశంలో తప్ప ఏ దేశంలోనూ ఆధార్ విధానం లేదు. ఆధార్ అనుసంధానం చేయడం వల్ల అద్భుతాలు చూస్తున్నాం. ప్రధాని మోదీ భారతదేశాన్ని గర్వించేలా చేశారు. మన దేశానికి ప్రపంచవ్యాప్తంగా మోదీ బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చారు. మారుతున్న పరిస్థితుల్లో ఇప్పుడు మీరు గంట ప్రాతిపదికన లేదా మీకు నచ్చిన సమయంలో హైబ్రిడ్ మోడల్ లో పని చేయవచ్చు. ఏపీని నాలెడ్జ్ హబ్‌గా మార్చాలని బలమైన సంకల్పంతో ఉన్నాను. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పెద్దమొత్తంలో డేటా ఉంది. ఏఐ ద్వారా తక్కువ సమయంలోనే సరైన నిర్ణయాన్నితీసుకోవడానికి ఉపయోగ పడుతుంది. వాతావరణ పరిస్థితులపై రైతులను అప్రమత్తం చేసేందుకు సందేశం పంపడంతో పాటు, పంట తెగుళ్లను గుర్తించవచ్చు. తెగుళ్ల నివారణకు డ్రోన్ ద్వారా పురుగుమందులను తక్కువ సమయంలో పిచుకారీ చేయడంతో పాటు అనర్థాన్ని తగ్గించవచ్చు. డ్రోన్ ద్వారా నిఘా పెట్టి శాంతి భద్రతలు కాపాడటానికి, ఇంకా వైద్య సేవల కోసం కూడా ఉపయోగించి వైద్య ఖర్చులను భారీగా తగ్గించుకోవచ్చు.ప్రస్తుతం మేము స్వర్ణాంధ్ర 2047 విజన్ సిద్ధం చేస్తున్నాము. అందులో 10 ప్రణాళికా సూత్రాలను ప్రధానంగా తీసుకొన్నాం. విజన్ ప్రకారం 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పని చేసి సాధిస్తాం. గత ఐదేళ్ల అసమర్థ పాలన వల్ల కొన్ని వారసత్వ సమస్యలు తలెత్తాయి.వాటిని సరిదిద్దుతున్నాం. P4 విధానంతో పేదరికాన్ని రూపుమాపవచ్చు. దేశానికి జనాభానే ఒక ఆస్తి. జనాభా సమతుల్యత గురించి అందరూ ఆలోచన చేయాలి.కొరియా, జపాన్, యూరప్ దేశాల్లో జనాభా లేమి సమస్య తలెత్తింది. యువత లేక పెరుగుతున్న వృద్ధుల సంఖ్యతో ఆ దేశాలు కలవర పడుతున్నాయి. భారతీయ ఐటీ నిపుణుల్లో అత్యధికులు ఏపీ, తెలంగాణకు చెందినవారే ఉన్నారు. రానున్న రోజుల్లోనూ సాంకేతికరంగంలో తెలుగువారిదే పైచేయిగా నిలవాలి. జనాభా, సాంకేతికతను సక్రమంగా నిర్వహించినట్లయితే భారతదేశం ప్రపంచానికే సేవా కేంద్రంగా మారుతుంది. అధిక సంపద కలిగిన వారు పేదలను దత్తత తీసుకుంటే వారు కూడా ఉన్నత స్థాయిలోకి వస్తారు. తద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు. దీనికోసం అందరూ చేతులు కలపాలి. పేదరికాన్ని రూపుమాపి అసమానతలను తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. డీప్ టెక్‌తో మనం ఉపాధి మార్గాలను సృష్టించగలం. సాంకేతికత ను నమ్ముకుంటే ఉపాధికి కొదవ ఉండదు. డీప్ టెక్ ద్వారా సంపదను సృష్టించగలం. దీని కోసం మరిన్ని ప్రోత్సాహకాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. వర్చువల్, ఫిజికల్ వర్కింగ్ లో ఉపాధిని సృష్టించడానికి కో-వర్కింగ్ స్టేషన్‌ల ఏర్పాటుకు ప్రోత్సాహం ఇస్తాం. స్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్ కోసం ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ విద్యా సంస్థలను తీసుకురాబోతున్నాం. నాలెడ్జ్ ఎకానమీకి భవిష్యత్ నగరంగా వైజాగ్ సిటీ నిలుస్తుంది. రాష్ట్రంలో నైపుణ్య గణన చేపట్టి స్కిల్స్ లేని వారికి శిక్షణ ద్వారా ఉపాధి మార్గాలు చూపిస్తాం. విద్యుత్ రంగంలో 1998లోనే సంస్కరణలు తీసుకొచ్చాను. ఇప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలు తెస్తున్నాము. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఎవరైనా ఇంటి పైకప్పు మీద సోలార్ రూఫ్ టాప్ ద్వారా సౌర విద్యుత్ ను ఉత్పత్తి చేయవచ్చు. గృహ అవసరాలకు పోను మిగిలింది గ్రిడ్ కు విక్రయించవచ్చు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నాం. వైజాగ్‌లో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్‌లో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి %NTPC-APGENCO% మధ్య ఒప్పందం జరిగింది. ప్రస్తుతం ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

## బీసీ హాస్టల్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

### - సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ

**సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 6 (ప్రజాక్షేత్రం)**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని బీసీ హాస్టల్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో స్థానిక బీసీ హాస్టల్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ నిర్వహించి విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతయినా అవసరమని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలువస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పాడుతాయని సూచించారు. కార్యక్రమంలో పోక్సో చట్టం, సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనైల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులందరూ చక్కగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించి, చట్టాలను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజేప్పుతూ సమాజానికి ఆదర్శవంతంగా ఉండాలని సూచించారు. మీ చుట్టు బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్ , ప్యానెల్ అడ్వకేట్ రుద్రయ్య స్వామి , లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, హాస్టల్ఇంచార్జి విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి నివాళులుఅర్పించిన స్వాములవారి లింగోటం అంబేద్కర్ యూత్ అధ్యక్షులు అన్నెపాక నాగేష్

**ఎస్ డబ్ల్యూ లింగోటం డిసెంబర్ 6(ప్రజాక్షేత్రం)**



భారత స్వతంత్ర సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బల హీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా నేడు మండల స్వాములవారి లింగోటం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి నివాళులు అర్పించి, వారి సేవలు కొనియాడిన స్వాములవారి లింగోటం అంబేద్కర్ యూత్ అధ్యక్షులు అన్నెపాక నాగేష్. ఈ కార్యక్రమంలో దుబ్బ అనిల్ బుషిపాక దశరథ బుషీపాక గణేష్ దుబ్బ నరసింహ ఆవుల శివ జంగిటి రాజు అన్నేపక గణేష్ అన్నెపక శరత్ దుబ్బ శ్రీకాంత్ తందితరులు పాల్గొన్నారు..

### జర్నలిస్టుల పిల్లలకు స్కూల్‌లో 50 ఫీజు రాయితీ కల్పించడంపై హర్షం వ్యక్తం చేసిన ఏపీజెయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లి శ్రీనివాసులు నాయుడు


**విశాఖపట్నం, డిసెంబర్ 6(ప్రజాక్షేత్రం):**



విశాఖపట్నం జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50% రాయితీ కల్పిస్తూ జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఏపీజెయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లి శ్రీనివాసులు నాయుడు హర్షం వ్యక్తం చేసారు.మీడియాకు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో నిత్యం పని ఒత్తిడితో పనిచేసే జర్నలిస్టులకు తాను అండగా నిలుస్తానని తెలిపారు.సమాజంలో ఎలాంటి ఆపద వచ్చినా ప్రజలకు చేదోడుగా నిలిచి, తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్న జర్నలిస్టులకు తాను అందుబాటులో ఉంటానని శ్రీనివాసులు నాయుడు ప్రకటనలో తెలిపారు.

## మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా జగదీశ్వర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6(ప్రజాక్షేత్రం):**



యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో మర్పల్లికి చెందిన జగదీశ్వర్ 729ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తనపై నమ్మకంతో ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించిన యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని జగదీ శ్వర్ పేర్కొన్నారు.

# భీంగల్ మండల కేంద్రంలో ప్రజాపాలన విజయోత్సవాలు

**భీంగల్ డిసెంబర్ : 6 (ప్రజాక్షేత్రం) :**

భీంగల్ మండల కేంద్రంలోని అంగడి బజార్ లో ప్రజా పాలన విజయోత్సవ సంబరాల కార్యక్రమంలో భాగంగా రైతు,మహిళా సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉర్దు అకాడమీ చైర్మన్ తాహేర్ బీన్ హందాన్,బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ముఖ్యఅతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో సాధించిన విజయాల గురించి వారు మాట్లాడారు.బాల్కొండ నియోజకవర్గంలో ముత్యాల సునీల్ కుమార్ ఓడిపోయినా ఎన్నికల సమయంలో చెప్పినట్టు నియోజకవర్గంలో గంజాయిని ఉక్కు పాదంతో అణిచివేసామని తెలిపారు.అలాగే ప్రభుత్వం దేశంలోనే అతిపెద్ద రుణమాఫీ రైతులకు ఏకకాలంలో 2 లక్షల లోపు రుణాలను మాఫీ చేశామని మిగిలిన రుణాలను ఈ ప్రజా ప్రభుత్వం త్వరలోనే మాఫీ చేస్తుందని అన్నారు.ఈనెల 9 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో రైతు భరోసా పై చర్చించి సంక్రాంతి తర్వాత ప్రతి రైతుకు రైతు భరోసా అందిస్తామని తెలిపారు.బాల్కొండ



నియోజకవర్గంలో ఇప్పటికే మెజారిటీ రైతులకు రుణమాఫీ అయిందని మిగిలిన రైతులకు త్వరలోనే మాఫీ అవుతుందని అన్నారు. వరి పంటకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని దీనివల్ల రైతులు ఎంతో ఆనందంగా ఉన్నారని అన్నారు.ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం ద్వారా,వందల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ద్వారా,500 కి గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా మహిళలకు వేల కోట్ల రూపాయలు ఆదా అవుతుందని అన్నారు.ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా తమ భావవ్యక్తీకరణ ను తెలుపుతున్నారని ముఖ్యమంత్రి ,మంత్రులు, ఎమ్మెల్యేలు ఇన్చార్జులు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండడం వల్ల సమస్యలను పరిష్కరించే మార్గం సులువుతుందని తెలిపారు.భీంగల్ మున్సిపాలిటీని అభివృద్ధి చెసే బాధ్యత తీసుకుంటానని ముత్యాల సునీల్ కుమార్ తెలిపారు.రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో ప్రజా ప్రభుత్వం ప్రజలకు మరింత అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భీంగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొదిరే స్వామి, పట్టణ అధ్యక్షుడు జె జె నర్సయ్య,మాజీ ఎంపీపీ కన్నె సురేందర్,డిసిసి డెలిగేట్ కుంట రమేష్ , ఎస్సీ సెల్ అధ్యక్షుడు పర్స అనంతరావు,మల్లెల లక్ష్మణ్, దేవిదాస్, చెప్పాలగణేష్ ,నల్లూరి శ్రీనివాస్,దైడి సురేష్,సాదుల్ల,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కల్కోడలో ఆధార్ సేవలు ప్రజలు ఉపయోగించుకోవాలి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6 ( ప్రజాక్షేత్రం):**

మార్పల్లి మండలంకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్, మర్పల్లి మండలంలోని కల్కోడా గ్రామం లో ఏర్పాటుచేసిన ఆధార్ సెంటర్లో,ఆధార్ కార్డ్ లో చేర్పులు,మార్పులు చేసుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతూ దూర ప్రాంతాలకు వెళ్లి అవస్థలుపడుతున్న వారి కోసం మర్పల్లి మండల పరిధిలోని కల్కోడ గ్రామంలో ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేశారని ప్రజలు ఉపయోగించుకోవాల నీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు యాదవ్ పేర్కొన్నారు.. ఆధార్ కార్డ్ లో పేరు, పుట్టిన తేదీ, వయస్సు చిరునామా ,ఫోటో , బయోమెట్రిక్, మార్పులు అదేవిధంగా నూతన ఆధార్ కార్డ్ నమోదును కూడా చేయడం జరుగుతుందని నిర్వాహకులు అనిల్ తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఆధార్ సేవా కేంద్రం లేక ప్రజలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.ఆధార్ సేవ కేంద్రం ను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని మరికొన్ని రోజుల తర్వాత సెంటర్ ను వేరే గ్రామానికి మార్చడం జరుగుతుందని తెలిపారు.

## గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి



**భీంగల్ డిసెంబర్ : 6 (ప్రజాక్షేత్రం) :**

గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ గా ఎన్రోల్ చేసుకోవాలని భీంగల్ మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో తిరుగుతూ రాజారామ్ యాదవ్ కోరడం జరిగింది.ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధాన్ని వినియోగించగలరని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య,మున్సిపల్ కౌన్సిలర్ మూత లింబాద్రి,మున్సిపల్ కోప్షన్ పర్స నవీన్,రాగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కండేరాయుడు మల్లయ్య కళ్యాణోత్సవ వేడుకలు



**నిజామాబాద్ డిసెంబర్:06(ప్రజాక్షేత్రం):**

ఆలూర్ మండలం కేంద్రంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నుండి నిర్వహించే కండేరాయుడు మల్లన్న జాతర ఉత్సవాల వేడుకలలో భాగంగా మొట్టమొదటి కార్యక్రమం అయినటువంటి కండేరాయుడు మల్లన్న కళ్యాణంకు ఒకరోజు ముందు పుట్టమను తీసుకువస్తారు.బీరోళ్ళతో డోలు సప్పుల్లతో మంగళ హారతులతో అంగరంగ వైభవంగా ఊరేగిస్తూ మల్లన్న గుడి నుండి ఆలూర్ గ్రామం చివర్లో ఉన్న పుట్ట వద్ద పట్నం వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్షింతలు వేసి పుట్టమన్ను(బంగారం)తీసుకుని మల్లయ్య మందిరానికి తీసుకువచ్చి కళ్యాణ మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.అలాగే శనివారం మల్లన్న కళ్యాణం అలాగే అన్న ప్రసాదం కార్యక్రమము జరుగుతుంది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బార్ల ముత్యం రెడ్డి, ఉపాధ్యక్షులు తిర్మాన్ పల్లి నవనీత్,క్యాషియర్ కేశ్ పల్లి గంగారెడ్డి,కామని సుమన్,ప్రధాన కార్యదర్శి గంధం రాములు,జాన్,సభ్యులు కళ్లెం మల్లేష్,రాజేందర్,భాస్కర్,గంగారెడ్డి,అశోక్,రఘుపతి అలాగే భక్తులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్కిచర్లలో అంబేద్కర్‌కు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంనివాళి

**మహబూబ్ నగర్ జిల్లా డిసెంబర్ 06(ప్రజాక్షేత్రం):**



బూతుపూర్ మండలం వెల్కిచర్లలో గ్రామంలో, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబెద్కర్ 68వ వర్ధంతి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు యాదయ్య మాట్లాడుతూ భారతదేశం లో అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా, భారత రాజ్యాంగాన్ని రాయడం జరిగిందన్నారు, రిజర్వేషన్ లు మరియు హక్కులు అందరికి అందుబాటులో ఉండేటట్లు చూసారని చెప్పారు. కాబట్టి అందరూ కుల మతాలకు అతీతంగా, ఆయన ఆశయాలు కొనసాగించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భీమయ్య, మల్లేష్, చిన్న కుర్మయ్య, జి శ్రీశైలం, శివకుమార్, కృష్ణ,బాల్ చెన్నయ్య, నరేందర్, శివ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సిద్ధాంతాలే నేటి సమాజానికి స్ఫూర్తి..

- జై భీమ్ యూత్ నాయకులు గునపర్తి అపురూప్..
- శంఖవరం జై యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం..



**డిసెంబర్ 6 శంఖవరం ప్రజాకేత్రం ప్రతినిధి...**

ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు%ా% ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం, దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు%ా% పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి అంటూ సమాజానికి బోధించిన మహనీయుడు డా. బి ఆర్ అంబేద్కర్ అని జై భీమ్ యూత్ నాయకులు గుణపర్తి అపురూప్ అన్నారు.మండల కేంద్రమైన శంఖవరం గ్రామంలో గల అంబేద్కర్ కాలనీ సమీపానన్న ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద శంఖవరం జై భీమ్ యూత్ సభ్యులు శికోలు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా మౌనం పాటించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో సత్కరించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంఖవరం జై భీమ్ యూత్ నాయకులు గుణపర్తి అపురూప్ మాట్లాడుతూ, కులం పునాదుల మీద ఒక జాతిని గాని, ఒక నీతిని గానినిర్మించలేరు, మీ బానిసత్వాన్ని మీరే పోగుట్టుకోవాలి. అందుకే దేవుడి మీద కానీ, మేధావుల మీద కానీ ఆధారపడవద్దు, స్వతంత్రంగా జీవించే అవకాశం ఉండి బానిస భావాలు కలిగిన వ్యక్తి కన్నా స్వతంత్ర భావాలున్న బానిస వెయ్యిరెట్లు మేలు%ా% ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు%ా% ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం%ా% దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు%ా% పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి%ా% మేకల్ని బలి ఇస్తారు కానీ పులుల్ని బలి ఇవ్వరు%ా% క్రూరత్వం కంటే నీచత్వమే హీనమైనది%ా% ఇలా ఒక వ్యక్తి తన వ్యక్తిత్వాన్ని పెంచుకోవడానికి, దాన్ని సగౌరవంగా కాపాడుకోవాలని దేశ ప్రజలకు అనేక సేవలందించిన ఘనత ఆయనకే చెందుతుందని అన్నారు. డా భీంరావ్ రాంజీ అంబేద్కర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న అప్పటి సెంట్రల్ ప్రావిన్సెస్ లో సైనిక స్థావరమైన 'మౌ' ఊరిలో (ఇప్పటి మధ్యప్రదేశ్ లో) రాంజీ మాలోజీ సాక్పాల్, భీమాబాయి దంపతులకు జన్మించాడు. నేటి మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లా వారి స్వస్థలం.ఆయన భారత రాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి, స్వాతం త్ర్యోద్యమ దళిత నాయకుడు, వృత్తి రీత్యా న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘ సంస్కర్త కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన మహోన్నత వ్యక్తి%ా% ఆయన 1956 డిసెంబర్ 6న మరణించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఒబామా అమెరికాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ ఆయనను మార్టిన్ లూథర్ కింగ్ తో పోల్చాడు. (మార్టిన్ లూథర్ కింగ్ అమెరికాకు చెందిన ప్రముఖ ఆఫ్రికన్-అమెరికన్ పౌరహక్కుల ఉద్యమకారుడు. మానవహక్కుల పరిరక్షణా ప్రతినిధిగా, నోబెల్ శాంతి బహుమతి పొందిన గొప్ప మానవతా వాదిగా ప్రపంచం గుర్తించిన మహా మనిషి). కొలంబియా విశ్వవిద్యా లయం లో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తూ ఆ శిలాఫలకంపై (అంబేద్కర్ ఒక విజ్ఞాన ప్రతీక) అని ముద్రించారని అన్నారు. యువత అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత దేశానికి బడుగు బలహీన వర్గాల వారికి సేవలు అందించాలని పిలుపునిచ్చారు.అనంతరం శంఖవరం గ్రామ దళిత ఉద్యమ నాయకులు, శంఖవరం మాజీ ఉపసర్పంచ్ గుద్దటి నాగేశ్వరరావు మాట్లాడుతూ, అంబేద్కర్ ను ఆధునిక భారత నిర్మాతగా ప్రపంచం గుర్తిస్తోంది%ా%కాని తరతరాలుగా కులమనే దొంతరలపై నడుస్తున్న శక్తులు అంబేద్కర్ ను రాజ్యాంగం ద్వారా తాను సూచించిన సమాజాభివృద్ధి సూత్రాలను తిరస్కరించడం ఆధిపత్య అహంకారానికి నిదర్శనం అని వెనకబడ్డ తరగతులకు ఓటు, రిజర్వేషన్లు అనే ఆయుధాలు అందించారని,కుల రహిత సమాజం కావాలని అంబేద్కర్ కాలనీలో గల యువత అంబేద్కర్ కార్యక్రమాలకు హాజరై ఆయన సిద్ధాంతాలను పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ సభ్యులు కోంకిపూడి అప్పారావు, చెవల మధు, బోడపాటి మణిబాబు, కానేటి సాల్మన్ రాజు, కొంగు రమేష్, కానేటి వెంకటరమణ, రాయి అనిల్, తదితర జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నిఅప్పులున్నా.. సంక్షేమాన్ని ఆపలేం..!

- ఏడాదిలో సంక్షేమానికి రూ.61వేల కోట్ల ఖర్చు
- బిఆర్ఎస్ పదేళ్ల పాలనతో ఆర్థిక సంక్షోభం
- వాళ్లు చేసిన అప్పులకు కాంగ్రెస్ వడ్డీ కడుతోంది
- అందుకే పథకాల అమలులో జాప్యం
- వచ్చే మార్చి నాటికి ప్రతి ఇంటికి పథకాలు
- తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- తాండూరులో ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు
- మాతా శిశు ఆసుపత్రిలో ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభం




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6( ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో ప్రభుత్వానికి అప్పులు ఉన్నా ప్రజల కోసం సంక్షేమాన్ని ఆపకుండా ముందకు సాగుతుందని తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. శుక్రవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలంగాణ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డితో కలిసి విజయోత్సవాలలో పాల్గొన్నారు.ఇందులో భాగంగా తాండూరు పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రిలో ఇందిరా మహిళ శక్తి ద్వారా ఏర్పాటు చేసిన క్యాంటీన్ ను ప్రారంభించారు. అదేవిధంగా కోడంగల్ రోడ్డు మార్గంలోని ఎస్వీఆర్ ఫం క్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పలు మహిళలు ఏర్పాటు చేసిన పలు ప్రదర్శనలను తిలకించారు. రాష్ట్ర ప్రభుత్వం తాండూరు పట్టణంలోని 35 మహిళ సంఘాలకు మంజూరు చేసిన రూ. 23.92 కోట్ల రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రసంగిస్తూ మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వానికి అందజేస్తే పదేళ్ల రాష్ట్ర వనరులను కొల్లగొట్టిందని విమర్శించారు. రెండు సార్లు అవకాశం ఇస్తే కుటుంబ పాలనతో 7లక్షల కోట్లు అప్పులు చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత బీఆర్ఎస్ చేసిన అప్పులకు వేల కోట్లు అప్పులు కడుతుందన్నారు. బీఆర్ఎస్ చేసిన ఆర్థిక సంక్షోభం వల్ల కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలలోఆలస్యంజరుగుతుందన్నారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఫించన్లు, మహాలక్ష్మీ ఉచిత ప్రయాణం. గృహజ్యోతి, గ్యాస్ సబ్సీడీ, రైతు భరోసా, రైతురుణమాఫీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమం. విద్యారంగ అభివృద్ధికి ఏడాది పాలనలో రూ.61 వేల కోట్లను ఖర్చు చేసిందన్నారు. రైతురుణమాఫీ కాని రైతులకు రుణమాఫీతో పాటు రైతు భరోసాపై వారంలోపు ప్రకటన వచ్చే అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వం నోటీఫికేషన్లు ఇచ్చి చేతుల దులుపుకుంటే కాంగ్రెస్ ఏడాదిలో 55వేల 140 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. సీఎంఆర్ఎఫ్ కింద రూ. 890 కోట్లు మంజూరు చేసిందన్నారు. గత ప్రభుత్వ ప్రభుత్వం చేసిన ఆర్థిక సంక్షోభంను తట్టుకుంటూ సంక్షేమాన్ని ఆపకుండా అమలు చె స్తుందని అన్నారు. వచ్చే యేడాది మార్చి నాటికి ఇంటింటికి ఆరు గ్యారెంటీలు అమలు చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.మహిళ శక్తి ద్వారా మహిళ సంఘాల్లోకి మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వం సంకల్పించి రుణాలు మంజూరు చేస్తుందన్నారు. చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సీఎం, స్పీకర్ సహాకారంతో నిధులు మంజూరు కావడం జరుగుతుందన్నారు. తాండూరు, పరిగి, అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సీఎం, స్పీకర్ స హాకారంతో జిల్లా అభివృద్ధికి సహాకారం అందిస్తామన్నారు.ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేసిందన్నారు. తాండూరు నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, కొ ట్ పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ అంజయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, నాయకులు అబ్దుల్ రవూఫ్, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, బోయరవి, బొంబీనా, భీంసింగ్, కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి, తహసీల్దార్ తారాసింగ్, ఆర్పీలు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 68 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన విద్యార్థి, యువజన,న్యాయవాదులు,ప్రజా సంఘాలు

**నంద్యాల ప్రజాక్షేత్రం న్యూస్**

డిసెంబర్ 6 స్థానిక నంద్యాల పట్టణంలోని %హ్ఎబూ% ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు విద్యార్థి, యువజన, న్యాయవాదుల,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 68 వర్ధంతి సందర్భంగా మన రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం, మన భవిష్యత్తును కాపాడుకుందాం అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది. షేక్ రియాజ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి డ్రిస్టిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (%ణ×జూ%) సునీత గారు %దీూవీజజుఖీ% స్టేట్ జనరల్ సెక్రెటరీ అసిస్టెంట్ ప్రొఫెసర్.డాక్టర్ నిరంజన్ గారు సమాజ్వాది పార్టీ జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్ గారు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ కుమార్,ఎస్సీ ఎస్టీ





మానిటరింగ్ కమిటీ సభ్యుడు జీవన్ రాజు,మాదిగ న్యాయవాదుల సంఘం జనరల్ సెక్రెటరీ పుల్లన్న

**హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**

అంబేద్కర్ గారి పటానడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగాని నిర్మించి పేద,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని,ప్రపంచ దేశాలలోనే గొప్ప చరిత్ర కలిగిన మహానుభావుడని, యువత అంబేద్కర్ గారి అడుగుజాడల్లో నడవాలని,అంబెద్కర్ గారి ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంబేద్కర్ గారి మరణాంతర%శీ% భారత దేశ ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్న ఇచ్చి గౌరవించిందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మొహమ్మద్, న్యాయవాదులు జగదీష్ ,మధు,శ్రీనివాసులు, కళాశాల లెక్చరర్ సునీల్ కుమారి మరియు అధ్యాపకులు విద్యార్థినీలు పాల్గొన్నారు

## కుప్పానగర్‌లో 68 వ అంబేద్కర్ వర్ధంతి

- అంబేద్కర్ సేవలు మరువలేనివి
- మాజీ ఎంపిటిసి శంకరమ్మ కృష్ణ



**సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 6 (ప్రజాక్షేత్రం)**

జహీరాబాద్ నియోజకవర్గం లోని ఝరాసంగం మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ గారి 68 వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపిటిసి శంకరమ్మ కృష్ణ మాట్లాడుతూ... అంటరానితనం హక్కులపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ లకు హక్కుల కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంత ముఖ్యమని అందులో ప్రతి ఒక్కరికి హక్కు ఉండాలని ఓటు హక్కుతో ఎవరినైనా ప్రశ్నించవచ్చని అన్నారు. అంబేద్కర్ సేవలు మరువలేనివని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజల గుండెల్లో ఎప్పుడూ నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముక్తా బాయి చందు కుమార్ సీనియర్ జర్నలిస్టు డాక్టర్ కళ్యాణ్ రామ్, శ్రీధర్, మల్లన్న, వెంకటేశం, సాయి కుమార్, శేఖర్, ప్రేమ్ కుమార్, సమ్మన్న, శివప్ప, దిలీప్, ఎండీ అస్లామ్, ఎండీ బాబర్, శ్రీనివాస్, యాదగిరి, మోహన్, ప్రశాంత్, అంబేద్కర్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.